ఘనంగా క్రిస్మస్ వేడుకలు

చర్చిల్లో పార్థనలు చేసిన క్రైస్తవులు
కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపిన
వివిధ పార్టీల నాయకులు
వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ,
మాజీ ఎమ్మెల్యే, పలువురు నేతలు

షాద్‌నగర్‌టౌన్, డిసెంబర్ 25: షాద్‌నగర్ పట్టణంలోని చర్చిల్లో బుధవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పట్టణంలోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక పార్థనలు చేసి క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, కౌన్సిలర్ సర్వర్‌పాషా, నాయకులు చెన్నయ్య, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, బాల్‌రాజు, యాదగిరియాదవ్, మాధవులు, ప్రవీణ్, క్రైస్తవులు పాల్గొన్నారు.

శాంతి మార్గంలో అందరూ నడువాలి

ఏసుప్రభువు చూపిన శాంతి మార్గంలో అందరూ నడువాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ అన్నారు. పట్టణంలోని ఎం.బీ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, కో-ఆప్షన్ సభ్యుడు కిషోర్, నాయకులు శ్రీనివాస్, సత్యనారాయణతో కలిసి పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దఅంబర్‌పేట : పెద్దఅంబర్‌పేటలోని బిలీవర్ ఈస్టర్న్ చర్చిలో స్థానిక కౌన్సిలర్ చల్లూరి మురళీధర్‌రెడ్డితో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దండెం రాంరెడ్డి.. క్రైస్తవులకు క్రిస్మస్ బహుమతులు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ల సంఘం అబ్బుల్లాపూర్‌మెట్ చైర్మన్ జయకుమార్, సుజాత, రోజా రమేశ్, సైమన్, తాతారావు, కృష్ణ, నగేశ్, మోజెస్, విజయ్, రాజు, రాజ, జగన్, మల్లికార్జున్, విజయ్‌కుమార్, యోహాను, రవికిరణ్, శ్రీను, అబ్రహం, లక్ష్మణ్, వీరస్వామి, రూపక్, భాస్కర్, నవీన్, కిరణ్, రోహిత్ పాల్గొన్నారు.

ఆమనగల్లు : పట్టణంలోని యంబి ఫిలడెల్ఫియా చర్చి, ఇమాన్యుయల్ బంజారా ప్రేయర్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రత్యేక ప్రార్థనలు, కేక్ కటింగ్, సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా చర్చిల పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

నందిగామ : ఫాతిమాపూర్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, బీఆర్ఎస్ నాయకులు

షాద్‌నగర్‌లోని బైపాస్ రోడ్డులో ఉన్న చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాబాద్‌లో..

షాబాద్ : మండలంలో క్రిస్మస్ వేడుకలు బుధవారం క్రైస్తవులు ఘనంగా జరుపుకొన్నారు. షాబాద్ హోలీస్పిరిట్, మరియాపురం ఆరోగ్యమాత చర్చి, షాబాద్ చర్చిలో ప్రార్థనలు చేశారు. మండలంలోని మరియాపురం, పోతుగల్, మాచన్‌పల్లి, నాగరకుంట, సోలీపేట్, మద్దూర్, హైతాబాద్, కేసారం, సర్దార్‌నగర్, బోనగిరిపల్లి తదితర గ్రామాలు ఏసు నామం, కీర్తనలతో మార్మోగాయి. కార్యక్రమంలో ఆయా చర్చిల పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

కడ్తాల్ : మండల పరిధిలోని కడ్తాల్ అడోనై కృపా ప్రార్థన మందిరం, రావిచేడ్ గ్రామంలోని చర్చిలో పాస్టర్ల ఆధ్వర్యంలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, రైతు కోఆర్డినేటర్ నర్సింహ, పాస్టర్లు డేవిడ్‌రాజ్, సోఫియాబేగం, దినకర్, మణికుమార్, రవీందర్, యోబు, రాజేశ్, నాయకులు పాండూనాయక్, విఠలయ్య, జంగయ్య, దాసు, సంఘ సభ్యులు రాజు, శ్రీనివాస్, రాజీవ్‌పైలెట్, నవీన్, మహేశ్, భాస్కర్‌రెడ్డి, మూర్తి, రాజ్‌గోపాల్, శ్రీకాంత్, అనంతయ్య పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్ : చేవెళ్ల పట్టణ కేంద్రంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. చేవెళ్లలోని పలు చర్చిల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండల నాయకులు చేవెళ్లలోని ఆయా చర్చిల్లో వేడుకలు నిర్వహించారు.

ఫాతిమపూర్ చర్చిలో..

నందిగామ : మున్సిపాలిటీలోని ఫాతిమాపూర్ చర్చిలో ఫాదర్ సైమాన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరై ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, క్రిస్టియన్లు పాల్గొన్నారు.

యాచారం : మండలంలో మేడిపల్లి, మల్కీజ్‌గూడ, యాచారం, గున్‌గల్, తులేఖుర్దు, నజ్దికోసింగారం, నందివనపర్తి, చింతపట్ల, తక్కళ్లపల్లితండా, తాడిపర్తి, కుర్మిద్ద తదితర గ్రామాల్లో పాస్టర్లు, మత పెద్దలు చర్చిల్లో బైబిల్‌ను బోధించారు. బాలగ్రామ్ చర్చిలో అనాథ పిల్లలు క్రిస్మస్‌ను ఘనంగా జరుపుకొన్నారు.

మాడ్గుల : మండల పరిధిలోని పాతబ్రాహ్మణపల్లి గ్రామంలో పాస్టర్ సోలోమాన్ రాజు, సత్య కృపల ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ సంబురాలు నిర్వహించారు. అగ్నిజ్వాల మినిస్ట్రీస్ వారు నిర్వహించిన కార్యక్రమం ఆటపాటల మధ్య సందడిగా క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకొన్నారు. కార్యక్రమంలో రఘురాంనాయక్, సోఫీ, ప్రదీప్, విశ్వనాథ్, అమర్‌నాథ్, సాంసన్ పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ : ఆలూర్ గ్రామంలోని క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ భూపాల్ శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక ఆర్ఎంపీ వైద్యుడు వినోద్‌కుమార్ ఆర్థిక సౌజన్యంతో వృద్ధులు, మహిళలకు దుప్పట్లు, చీరెలు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు హనోక్, తిమోతి, సంఘం సభ్యులు మల్లేశ్, నర్సింగ్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దామరగిద్ద గ్రామంలో..

దామరగిద్దలో అపోస్తులిక సంఘం ఆధ్వర్యంలో చర్చిలో ప్రార్థనలు చేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ బి.అంజయ్య, ప్రీస్టులు సిమోన్, నర్సింహులు, డెకన్స్ సామ్యూల్, పవన్ పాల్గొన్నారు.

కడ్తాల్ : క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, క్రైస్తవులు

చేవెళ్ల టౌన్ : సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు

యాచారంలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవ మత పెద్దలు

పెద్దఅంబర్‌పేట: క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు రాంరెడ్డి, కౌన్సిలర్ తదితరులు

ఆమనగల్లు పట్టణంలోని ఫిలడెల్ఫియా చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

షాబాద్: మరియాపురం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

చేవెళ్ల రూరల్ : ఆలూర్‌లో దుప్పట్లు, చీరెలు పంపిణీ చేస్తున్న సీఐ భూపాల్ శ్రీధర్, వినోద్‌కుమార్

షాబాద్: మరియాపురం చర్చిలో..

ఆమనగల్లు : ఇమాన్యుయల్ బంజారా ప్రేయర్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు

దామరగిద్దలోని చర్చిలో పార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

మాడ్గుల : పాత బ్రాహ్మణపల్లి గ్రామంలో..

ఎమ్మెల్యే సబితారెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నేత

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 25 : మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కెప్టెన్ అంజన్‌గౌడ్ బుధవారం నగరంలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తిరుపతి ప్రసాదం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అలుపెరుగని పోరాటం చేయాలని సబితారెడ్డి సూచించినట్లు అంజన్‌గౌడ్ తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని కలిసిన తెలంగాణ ఉద్యమకారుడు కుమ్మరి దర్శన్ తదితరులు

షాబాద్, డిసెంబర్ 25 : కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నేతలు కలిశారు. బుధవారం నగరంలోని ఆయన నివాసంలో షాబాద్ మండలంలోని సంకెపల్లిగూడ, మన్‌మర్రి, బోడంపహాడ్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నరేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట మాజీ సర్పంచ్ దర్శన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణరెడ్డి, జగదీశ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేందర్ ఉన్నారు.


పట్నం నరేందర్‌రెడ్డిని కలిసిన షాబాద్ మండలం మన్‌మర్రి బీఆర్ఎస్ పార్టీ నేతలు

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

యాచారంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాల జేఏసీ నాయకులు

యాచారం, డిసెంబర్25: అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ యాచారంలో మాలల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం మాల జేఏసీ నాయకులు ఆందోళన చేపట్టారు. మండల కేంద్రంలోని నాగార్జునసాగర్ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అమిత్‌షా, మోడీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుండాలు మాట్లాడుతూ.. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. లేదంటే దేశ వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో మాల జేఏసీ నాయకులు మారయ్య, కృష్ణ, రాములు, యాదయ్య, బుగ్గరాములు, బాలచందర్, గోపాల్, కిషన్, మహేశ్, ధన్‌రాజ్, స్వరూప, శశికళ, సువర్ణ ఉన్నారు.

వాజ్‌పేయికి ఘన నివాళి

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 25 : భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా శంకర్‌పల్లిలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెలే కేఎస్ రత్నం బుధవారం ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో దిశ అభివృద్ధి కమిటీ జిల్లా సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎల్.ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు రాములుగౌడ్, కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పరమేశ్వర్‌రెడ్డి, బీజేపీ మున్సిపల్ ఇన్‌చార్జి వాసుదేవ్‌కన్న, మాజీ ఎంపీపీ నర్సింహ, మాజీ సర్పంచ్ బయ్యన్న, మండల బీజేపీ ఉపాధ్యక్షుడు వెంకటేశ్, నర్సింహారెడ్డి, నాయకులు వీరేందర్, ప్రవీణ్‌కుమార్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

షాబాద్‌లో

షాబాద్ : మండలంలో భారత మాజీ ప్రధానమంత్రి అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలో అటల్‌బిహారీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు లంబాడి కిరణ్‌కుమార్, నాయకులు శ్రీధర్‌రెడ్డి, మహేందర్, రాజీవ్‌రెడ్డి, మహేందర్, రవిగౌడ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

మాడ్గుల : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పెద్దయ్యయాదవ్, నాయకులు దండు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్ : మండల కేంద్రంలో అటల్ బిహారీ వాజపేయి చిత్రపటానికి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, బీజేపీ నాయకులు వైభవ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, వెంకటేశ్, భార్గవ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జయసింహారెడ్డి నివాళులర్పించారు.

'రెడీ టు సర్వ్' ఆధ్వర్యంలో అన్నదానం

ఓల్డేజ్ హోమ్‌లో అన్నదానం చేస్తున్న నరసింహ, పెద్ది శంకర్

ఆర్కేపురం, డిసెంబర్ 25 : ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని రెడీ టు సర్వ్ ఫౌండేషన్ చైర్మన్ పెద్ది శంకర్ అన్నారు. బుధవారం నరసింహ అనురాధ కుమారుడు శరత్‌వంశీ జయంతి సందర్భంగా ఓల్డ్ ఏజ్ హోమ్‌లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతి ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో విజయ్ భాస్కర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

మన్సూరాబాద్, డిసెంబర్ 25: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి జడ్జెస్‌కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను వనస్థలిపురం ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీల్లో శాంతిభద్రతలను కాపాడేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయన్నారు. చోరీలు, శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నమైనప్పుడు నిందితులను గుర్తించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, కాలనీవాసులు కరుణాకర్‌రెడ్డి, యాదగిరేందర్‌రావు, నాయకులు నాగరాజు, నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

రోడ్డు పక్కనే చెత్త

ప్రధాన రోడ్లపై వెదజల్లుతున్న దుర్గంధం

ఆరుట్లలో రోడ్డుపక్కన పారబోసిన చెత్త

మంచాల, డిసెంబర్ 25: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పారిశుధ్య సమస్యతో ప్రజలు నిత్యం సమతమమవుతున్నారు. ఎక్కడ చూసినా రోడ్డుకు ఇరువైపులా చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలతో కనిపిస్తున్నాయి. మండలంలోని ఆరుట్ల, ఎల్లమ్మతండా జాపాల తదితర గ్రామాల్లో రోడ్లపై చెత్తాచెదారాన్ని వేస్తుండడంతో దుర్గంధం వెదజల్లడమే కాకుండా డంపింగ్‌యార్డు తలపించేలా చెత్త పేరుకుపోయింది. గతంలో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరించేవారు. కానీ ఇప్పుడు10రోజుల ఒక్కసారి కూడా చెత్తసేకరణ కోసం పంచాయతీ ట్రాక్టర్లు రాకపోవడంతో ప్రజలు, వ్యాపారులు వ్యర్థపదార్థాలను రాత్రికి రాత్రే రోడ్డు పక్కన పడేస్తున్నారు. ఇకనైనా అధికారులు చెత్తాచెదారాన్ని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.


సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 25 : మంచాల మండల పరిధిలోని జాపాల గ్రామంలో 2008-2009లో పదోతరగతి పూర్తిచేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ఓ రిసార్ట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి నాటి గురువులు జగదీశ్వర్‌రెడ్డి, భిక్షపతి, కృష్ణమూర్తి, పాండురంగం, కరుణాకర్‌రెడ్డి, విజయకుమారి హాజరయ్యారు.

పారిశుధ్య కార్మికులకు స్వెటర్ల పంపిణీ

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 25: గ్రేటర్ నల్లగొండ ఎంజేఎఫ్ లయన్స్ క్లబ్ సహకారంతో బుధవారం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలోని పారిశుధ్య కార్మికులు, వాటర్‌మెన్‌లు, ఎలక్ట్రీషియన్లు 200 మందికి లయన్స్ క్లబ్ ప్రతినిధులు మోహన్‌రావు, కృష్ణారెడ్డి స్వెటర్లు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు భాస్కర్, సంజీవరెడ్డి, లింగయ్య, రాజలింగం, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

కొండాపూర్, డిసెంబర్ 25: ఆలిండియా క్రాఫ్ట్స్ మేళాలో భాగంగా మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనల్లో పలువురి నృత్యకారుల ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బుధవారం కూచిపూడి, ఒడిస్సీ, పురూలియా చౌ నృత్యాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. రఘుపాత్రుని శ్రీకాంత్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు, సుస్మితా మిశ్ర శిష్య బృందం ప్రదర్శించిన ఒడిస్సీ నృత్యాలు, సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ ఆధ్వర్యంలో రూప్ చంద్ బృందం ప్రదర్శించిన పురూలియా చౌ నృత్యాలు ఆద్యాంతం ఆకట్టుకున్నాయి.

సంపూర్ణ కంఠస్థ ఋగ్వేద పారాయణం

బడంగ్‌పేట, డిసెంబర్ 25 : మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడ గాయత్రీనగర్‌లో ఋగ్వేదాన్ని పూర్తి చేసుకున్న విద్యార్థి ఆదిత్య జోషి సంపూర్ణ కంఠస్థ ఋగ్వేద ఘన పారాయణం చేశారు. బ్రహ్మశ్రీ చింతలపల్లి ఉమాశంకర ఘనాపాఠి 20 ఏండ్ల క్రితం అనేక మంది విద్యార్థులకు శ్రీ శారదాంబ వేద విద్యాలయంను స్థాపించి ఋగ్వేదములు బోధిస్తున్నారు. ఈ పాఠశాలలో ఋగ్వేద ఘనాంతమును పూర్తి చేసుకున్న అదిత్య జోషి విద్యార్థి సంపూర్ణ కంఠస్థ ఋగ్వేద ఘన పారాయణం చేశారు. వేద పాఠశాలలను ప్రోత్సహిస్తున్న వేద విద్యా వ్యాప్తికి కృషి చేసి ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో వేద విద్యార్థులు పాల్గొన్నారు.

సంపూర్ణ కంఠస్థ ఋగ్వేద ఘన పారాయణం చేస్తున్న విద్యార్థి ఆదిత్య జోషి

మాలలు ఐక్యం కావాలి

నూతన కమిటీతో మాల జేఏసీ నాయకులు

యాచారం, డిసెంబర్25: మాలల అభ్యున్నతికి అందరూ ఐక్యతను చాటాలని మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చిక్కుడు గుండాలు అన్నారు. మండల కేంద్రంలో మాల జేఏసీ సమావేశాన్ని మండల నాయకుడు కాశమల్ల యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మాల జేఏసీ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుండాలు మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ అంశం సరైంది కాదని, వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు పోరాడాలన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మాల జేఏసీ అధ్యక్షుడిగా మండలి గోపాల్, ప్రధాన కార్యదర్శిగా కిషన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాల జేఏసీ నాయకులు మారయ్య, రాములు, కృష్ణ, బుగ్గరాములు, యాదయ్య, స్వరూప, శశికళ, సువర్ణ, మహేశ్, ధన్‌రాజ్, వివేక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మాడ్గుల, డిసెంబర్25: మండల పరిధిలోని కలకొండ గ్రామానికి చెందిన వంగూరు మాసయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు మాజీ సర్పంచ్ పవన్‌కుమార్‌రెడ్డి బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లేశ్‌యాదవ్, బక్కయ్య, జహాగీర్, శ్రీశైలం, శ్రీను, మల్లేశ్, నరేశ్, మణికంఠ పాల్గొన్నారు.

ఘనంగా గోశాలలో పూజలు

సైదాబాద్, డిసెంబర్ 25 : మాదన్నపేట మార్కెట్‌లోని గోశాలలో బుధవారం శ్రీకృష్ణుడి అభిషేకం, నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా జరిగింది. అబిడ్స్ ఇస్కాన్ టెంపుల్ ప్రతినిధి ప్రేమరతన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత సారాంశాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేసి ఆచరించేలా కృషి చేయడమే తమ లక్ష్యమన్నారు. హరేరామ, హరేకృష్ణ మంత్రాన్ని ప్రతి ఒక్కరూ జపించాలన్నారు. కార్యక్రమంలో గోశాల ప్రతినిధులు సహదేవ్‌యాదవ్, ఉగాది మహేశ్, నిరంజన్‌యాదవ్, శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, వరుణ్, పండిత్, యుగంధర్, జనార్దన్, అనిల్‌యాదవ్, వెంకటేశ్, నాగరాజ్ పాల్గొన్నారు.